31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 04 ఫిబ్రవరి 2026 పేజీలు : 8

### మున్సిపల్ ఎన్నికల్లో

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

### కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 3 :** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న మెట్పల్లి మున్సిపల్ అభ్యర్థులకు బి-ఫాంలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి అభివృద్ధిలో స్పష్టమైన చరిత్ర ఉందని, మాజీ సీఎం కేసీఆర్ హయాంలో మెట్పల్లి పట్టణం ఎన్నో అభివృద్ధి పనులకు -2లో

# నేను చేసిన తప్పేంటి?





-రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా పనిచేయడమే నా తప్పా..

-కష్టకాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉండటం నా బాధ్యత కాదా?

-బిఆర్ఎస్ ఎమ్మెల్యేతో చర్చించి జాబితా రూపొందించడం ఏమిటి..?

-నాలుగు దశాబ్దాలుగా క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్త పార్టీ కోసం పని చేస్తున్న మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 3 :** తాను చేసిన తప్పేంటని, రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా పనిచేయడమే తన తప్పా అని, నాలుగు దశాబ్దాలుగా పార్టీకోసం పని చేయడమే పాపమా అని, కష్టకాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉండటం నా బాధ్యత కాదా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యేతో చర్చించి జాబితా రూపొందించడం ఏమిటని, నాలుగు దశాబ్దాలుగా క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్త పార్టీ కోసం పని చేస్తున్నానని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ -2లో

### అన్ని వర్గాలకు సమన్వయంగా

## టికెట్ల కేటాయింపు

**తుది కసరత్తు అనంతరం బి-ఫాంలు అందించిన మంత్రి అడ్లూరి**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 3 :** మున్సిపాల్ ఎన్నికల్లో ధర్మపురిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ఫైనల్ చేశారు. ఈసారి మున్సిపాల్ ఎన్నికల్లో ధర్మపురి మున్సిపాలిటి పరిధిలోని 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయడానికి పెద్ద ఎత్తున అభ్యర్థులు ఆసక్తి చూపారు. వార్డుల్లో రెబల్స్ బెడద లేకుండ అన్ని వర్గాలను ఒప్పించి చివరకు అభ్యర్థులను మంత్రి అడ్లూరి ఫైనల్ చేశారు. మున్సిపాల్ ఎన్నికలపై మొదటి నుంచి ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ టికెట్ల కేటాయింపు విషయంలో తనదైన పద్ధతిలో వివాదాలకు తాపు లేకుండ చర్యలు తీసుకున్నారు. సుదీర్ఘ చర్చల తరువాత అన్ని రకాల సమీకరణతో పట్టణంలోని అన్ని వర్గాలకు సమ న్యాయం చేసే విధంగా మంత్రి అడ్లూరి కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ బీ-ఫారాలను ఎన్నికల అధికారులకు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు అందజేశారు. 1వ వార్డు అభ్యర్థిగా అయ్యోరి వేణుగోపాల్, 2వ వార్డు అభ్యర్థిగా సంగంబట్ల సంతోషి, 3వ వార్డు అభ్యర్థిగా ఇందారపు రామయ్య, 4వ వార్డు అభ్యర్థిగా కొమురవెల్లి -2లో

### హుజురాబాద్‌లో ముగిసిన

## బి ఫారాల ప్రహసనం

**(కోరెం సుధాకర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్):** మున్సిపల్ ఎన్నికల్లో ఎట్టకేలకు ప్రధాన పార్టీల ఎన్నికల ప్రహసనం ముగిసింది. ఏడాది క్రితమే అప్పటి పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఆనాటి నుండి ఆశావహులు మున్సిపల్ ఎన్నికలకోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ కోసం సిద్ధం కావడంతో ఆశావహులు ఎన్నికలకు సిద్ధం అయ్యారు. అయితే.. కొందరు ఆశావహులు రిజర్వేషన్లు కలిసిరాక పోటీలో ఉండలేక పోయారు. మరికొందరు తమ సొంత వార్డుల్లో రిజర్వేషన్ అనుకూలించక మరో వార్డుకు జంప్ అయ్యారు. ఇంకొందరు పార్టీ టికెట్ రాకపోవడంతో పార్టీ జంప్ కాగా పలువురు ఇండిపెండెంట్లుగా బరిలో దిగుతున్నారు. బి ఫారాలు కొందరికి ముందే కన్ఫర్మ్ కాగా.. మరికొందరు చివరి క్షణంలో ఊగిసలాట, ఉత్కంఠ మధ్య పొందారు. చివరికి అన్ని పార్టీల బీఫారాలు రావడంతో అభ్యర్థులు ఊపిరిపీల్చుకోగా.. దక్కనివారు కొందరు నామినేషన్లు విత్ డ్రా చేసుకోగా మరికొందరు ఇండిపెండెంట్లుగా బరిలో దిగారు. మొత్తం 30 వార్డులకు 143 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అత్యధికంగా 29 వ వార్డులో 10 మంది పోటీ చేస్తుండగా ఏడు చోట్ల ముగ్గురు అభ్యర్థులు, తొమ్మిది చోట్ల నలుగురు అభ్యర్థులు, మూడు చోట్ల ఐదుగురు అభ్యర్థులు, తొమ్మిది చోట్ల ఆరుగురు అభ్యర్థులు, ఒక చోట ఏడుగురు బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహారణ తదనంతరం ఊహించినదానికంటే తక్కువమందే బరిలో నిలిచారు. అన్ని వార్డుల్లో ప్రధాన పార్టీలు అభ్యర్థులను నిలిపాయి. కొందరు ఇండిపెండెంట్లు బలమైన పోటీ ఇచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి.

**విద్యార్హతలు ఇవే..**

ఏడో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వినీత డాక్టరేట్ (పీహెచ్డి) కలిగి ఉండగా.. 35 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేట్లు నామినేషన్లు వేశారు. 14 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు, అండర్ గ్రాడ్యుయేట్లు 54 మంది, 18 మంది నిరక్షరాస్యులు పోటీలో కాగా మరో 16 మంది తమ క్వాలిఫికేషన్ పేర్కొనలేదు.

## హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, ఫిబ్రవరి 3 :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను కొనసాగించామని దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాన్ని మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఉచిత బస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలు అందజేశామని ఈ పథకాలను ప్రజలకు చెప్పాలని సూచించారు.ఎవ్వరూ అజాగ్రత్తగా ఉండొద్దని ,గట్టిగా కష్టపడి విజయతీరాలకు చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ అభ్యర్థులు,నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో...

**మొదటి పేజీ తరువాయి....** నాంది పలికిందని, ముఖ్యంగా గతంలో నీటి సమస్య తీవ్రంగా ఉండేదని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని, యువతకు అవకాశాలు కల్పిస్తూ కొత్త యువ అభ్యర్థులతో మంచి మున్సిపల్ పాలన అందించాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామన్నారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మెట్పల్లి పట్టణానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏమీ జరగలేదని, కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో అక్రమ కబ్జాలు పెరిగాయని, ప్రజలకు ఎలాంటి భద్రత లేకుండా పరిస్థితులు తయారయ్యాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే పట్టణంలో శాంతి భద్రతలు, పారదర్శక పాలన, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మెట్పల్లిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందని ప్రజలను కోరారు.

## అన్ని వర్గాలకు సమన్వయంగా...

**మొదటి పేజీ తరువాయి....** పవన్‌కుమార్, 5వ వార్డు అభ్యర్థిగా వేముల నాగలక్ష్మి, 6వ వార్డు అభ్యర్థిగా ముదుసుల ప్రశాంత్, 7వ వార్డు అభ్యర్థిగా వాంక్ డోత్ విజయ్ బాబు, 8వ వార్డు అభ్యర్థిగా జంజిరికాని సువర్ణ, 9వ వార్డు అభ్యర్థిగా వీరవేణి నాగలక్ష్మి, 10వ వార్డు అభ్యర్థిగా సంగి ఆనంద్, 11వ వార్డు అభ్యర్థిగా జక్కు పద్మ, 12వ వార్డు అభ్యర్థిగా చుక్క సంధ్య, 13వ వార్డు అభ్యర్థిగా చీపిరిశెట్టి రాజేశ్, 14వ వార్డు అభ్యర్థిగా వేముల రమాదేవి, 15వ వార్డు అభ్యర్థిగా ఓజ్జల లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో నిలిచారు.

# నేను చేసిన తప్పేంటి?






**మొదటి పేజీ తరువాయి....** జగిత్యాలకు వచ్చిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఎంతటి వారైనా పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని వ్యాఖ్యనించారని, తనకు నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ తో అనుబంధం ఉందని, నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఒడిదుడుకులు చూశానని, జగిత్యాలలో 2019 మినహా అన్ని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిందన్నారు. ప్రవాహానికి ఎదురీతలో కూడా జగిత్యాల, రాయికల్ మున్సిపల్ లో కార్యకర్తలు పట్టుదలతో పోటీ చేసి, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారన్నారు. బిఆర్ఎస్ పాలనలో దశాబ్ద కాలం పోరాటం చేశామని, ప్రస్తుతం జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డుల్లో కనీసం 40 గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు..టిక్కెట్లు ఆశించడం సహజమని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేసి, కాంగ్రెస్ జెండా మోసిన వారి పేర్లను తాను ప్రతిపాదించానని, అభ్యర్థులు ఎవరైనా.. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారికే టిక్కెట్లు ఇవ్వాలని కోరానని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తాను జాబితా అందజేశానన్నారు. కాంగ్రెస్ పార్టీ నిబద్ధత గల రాజకీయ పార్టీ అని, రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా, రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అని, పార్టీ ఫిరాయింపు చట్టం కింద ఆయనకు నోటీసు జారీ కాగా, స్పీకర్ కు తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అని అఫిడవిట్ ఇచ్చారు అని గుర్తు చేశారు. ఇటీవలే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గాంధీ భవన్ కు రావడం పై తాను మంత్రులు, టిపిసిసి అగ్రనేతలను నిలదీశానని, బిఆర్ఎస్ ఎమ్మెల్యేను కూర్చోబెట్టుకొని కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల టికెట్ల పై చర్చించడం ఏమిటని, క్రమశిక్షణ ఎవరు ఉల్లంఘించారో సమాధానం చెప్పాలన్నారు. దేశం అంతా రాజ్యంగ పరిరక్షణకు పాటుపడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని, తాను ఐదేళ్లు శాసనమండలిలో ఒంటరిగా బిఆర్ఎస్పై పోరాటం చేశానని, జగిత్యాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేతో చర్చించి జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీల కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా రూపొందించడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారి భవిష్యత్తు ఏమి కావాలని, పదేళ్లు కష్టపడిన కార్యకర్తల తినే కాడి పల్లెం లాకెళ్ళితే ఎంత ఆవేదన ఉంటుందని, తుది జాబితాలో మార్పులు చేర్పులు ఏమిటని, పార్టీ లో ఏం జరుగుతోందని అధిష్టానాన్ని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు ప్రకటిస్తే గానీ ఎవరు కాంగ్రెస్ అభ్యర్థి తెలిసేలా లేదని, క్రమశిక్షణ గల కార్యకర్తగా రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా మాట్లాడటమే తాను చేసిన తప్పా అని, ఎవరు క్రమశిక్షణ ఉల్లంఘిస్తున్నారో వెల్లడించాలన్నారు. ఎన్నికల్లో జెండా మోసిన వారికి అవకాశం ఇస్తామని అగ్రనేతలు పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారని, దశాబ్ద కాలంగా పార్టీని నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తలకు వలసవాదులకు.. అవకాశ వాదులకు జరుగుతున్న పోటీ ఇదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కులు కాపాడాల్సిన బాధ్యత తన పై ఉందని, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్ జగిత్యాలలో జరుగుతున్న పరిణామాలను పరిశీలించాలని, గతంలో తాను లిఖిత పూర్వకముగా లేఖ అందించానన్నారు. పార్టీ కోసం పనిచేసినా వారి అవకాశాలను కాజేస్తే సహించేది ఎలా అని, జీవితంలో ఒక్కసారి కూడా కాంగ్రెస్ పార్టీ జెండా పట్టని వారికి బిఫారం ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలు ఏం కావాలని, రాయికల్లో ఏకాభిప్రాయంతో జాబితా ఇస్తే.. సగానికి పైగా కాంగ్రెస్ జెండా పట్టని వారికి బిఫాంలు ఇస్తే, అక్కడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బరిలో నుండి ఉపసంహరించుకున్నారన్నారు. తాను. చేసిన తప్పు ఏమిటని, పాపం ఏమిటని, తెలంగాణ ఉద్యమ సమయంలో రెండుసార్లు పార్టీ ఆదేశాల మేరకు క్రమశిక్షణ గల కార్యకర్తగా కేసీఆర్ పై రెండు సార్లు పోటీ చేశానని గుర్తు చేశారు. గాంధీ భవన్లో మున్సిపల్ ఎన్నికలపై చర్చించే అంతర్గత సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాల్గొనడంపై తాను ప్రశ్నించడమే తప్పు అయితే తన పై చర్య తీసుకోవాలని, తనపై కోపం కార్యకర్తల పై చూపడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ప్రతిపాదించిన జాబితా పై అభ్యంతరం ఉంటే కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రకటించకుండా, తుది జాబితాలో పేర్లు ప్రకటించిన వారి పేర్లు మార్చడం ఏమిటని ప్రశ్నించారు. పార్టీ ఆలోచనా విధానాన్ని, సిద్ధాంతాన్ని ఎవరు అతిక్రమిస్తున్నారని, దేశంలో రాహుల్ గాంధీ జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అంటూ పని చేస్తుంటే.. జగిత్యాలలో ఏం జరుగుతుందని ప్రశ్నించారు. జెండా మోసిన కార్యకర్తలకు అండగా నిలుస్తానని, కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయం అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి నా ధ్యేయం

**-ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 3.** సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి నా ప్రధమ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని 2వ, 3వ వార్డులలో ఆయన మంగళవారం రోజున సాయంత్రం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే





సుల్తానాబాద్ పట్టణాన్ని 2 సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని, మరిన్ని అభివృద్ధి పనులకు రూ .15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి 4కోట్లతో నూతన గెస్ట్ హౌస్ భవనాన్ని నిర్మాణం చేస్తామని, కొత్త మున్సిపల్ ఆఫీస్ భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టపల్లి క్రాసింగ్ వరకు 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలు తమ పనితీరును, అభివృద్ధి పనులను చూసి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్లికార్జున స్వామి రథోత్సవం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**-జాతర ఉత్సవాలలో పాల్గొన్న ప్రజలు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని కేశాపుర్,కోజనకొత్తూర్ గ్రామలలో శ్రీ మల్లికార్జున స్వామి బ్రహోత్సవాల లో భాగంగా అర్చకులు రోట్టె కిషన్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రథయాత్ర ఘనంగా జరుగింది. ఉదయం మల్లికార్జున స్వామి పల్లకి ఊరేగింపుగా పల్లకిలో మల్లికార్జున దేవస్థానానికి తిసుకొనివచ్చారు. మల్లికార్జున స్వామి మాండాలమ్మ, కేతమ్మను గ్రామస్తులు ప్రత్యేకతలో స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు.గ్రామంలో జాతర ఉత్సవం కనుల పండగ జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చల్ల రక్షిత పురుషోతం,భోనగిరి స్వాతి భుమేశ్, నాయకులు దాసరి పోశేట్టి,ఉపసర్పంచ్ బజన్నోల శ్రీధర్,మీరా నాగార్జున, కలిగేటీ బోర్రన్న,కుడ సంజివ్, మల్లెష్, రాజేశ్వర్,శ్రీనివాస్,నాగేష్,రాము,మనోజ్ , అనంత్,మధు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించాలి

**-ఇబ్రహింపట్నం ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వనజ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (03) :**

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఆరోగ్య కేంద్ర వైధ్యదికారి డాక్టర్ వనజ అన్నారు. మంగళవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని ఆరోగ్య కేంద్రం లో ఎఎన్ఎం,ఆశ కార్యకర్తలు, సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. గ్రామలలో సిజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ప్రజలను ఉంచాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసావలు చేయించాలని సుచించారు.అనతరం ఎఎన్ఎం, సిబ్బంది, ఆశలు డాక్టర్ ను శాలువలతో సన్మాణం చేశారు. ఈకార్యక్రమంలో సిబ్బంది, ఎఎన్ఎం, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కోరుట్లలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి

# సీఎం కప్ పోటీల సన్నాహక సమావేశం



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 03 :** కోరుట్ల పట్టణంలోని మండల వనరుల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సమావేశంలో కోరుట్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కోరుట్ల మెట్‌పల్లి మల్లాపూర్ ఇబ్రహీం పట్నం మండలాల నుండి నియోజకవర్గ స్థాయికి ఎంపికైన విద్యార్థులు తప్పనిసరిగా పోటీల్లో పాల్గొనేలా వ్యాయామ ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు షెడ్యూల్ ప్రకారం పోటీలు క్రమబద్ధంగా నిర్వహించా లన్నారు క్రీడా పోటీలు కోరుట్ల జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించ బడతాయని తెలిపారు 05-02-2026న ఖో-ఖో, కబడ్డీ పోటీలు, 06-02-2026న వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు, 07-02-2026న చెస్ బ్యాడ్మింటన్ యోగా పోటీలు జరుగుతాయని వివరించారు.విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆటల వల్ల శారీర కంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా చదువు లోనూ చురుకుదనం పెరుగు తుందని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో పెటా కార్యదర్శి అశోక్ విజయ్ మహిపాల్ శ్రీకాంత్ అజయ్ లక్ష్మణ్ దివ్య శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేదు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఫిబ్రవరి 3 :** పట్టణ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు లేదని, పార్టీ కోసం పనిచేయని వారికి టికెట్లు ఇవ్వడంతో నిరూపితం అయ్యిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి గత ముప్పై సంవత్సరాలు గా సేవ చేస్తున్నానని, పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తే పార్టీ కి ఎలాంటి సేవ చేయని వారికి టికెట్ ఇచ్చారన్నారు. పార్టీ కార్యకర్తగా, పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ ఉనికి కాపాడుతూ. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి పక్ష హోదాలో ఉండి అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు చేశానని, ఎన్నోసార్లు అర్ధరాత్రి పూట అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచారని పార్టీ కోసం కేసులు కూడా నమోదు అయ్యాయని అన్నారు. పార్టీ కోసం కష్ట పడిన తనను కాదని పార్టీకి ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని తీసుకువచ్చి తన స్థానంలో పార్టీ బీ ఫామ్ ఇవ్వడం అన్యాయం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ టికెట్ తీసుకున్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లో ఉండి గతంలో పార్టీ అభ్యర్థుల పై రెబల్ గా పోటీ చేయడమే కాకుండా, ఇతర పార్టీ వ్యక్తికి మద్దతు తెలిపాడని ఆరోపించారు. పార్టీ తన కష్టాన్ని, పార్టీకి చేసిన సేవను గుర్తించపోయిన తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్నికల నుండి తప్పుకుంటున్నానని పాషా తెలిపారు.

## రాష్ట్రస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షకు ఎంపికైన విద్యార్థిని



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (03) :** జగిత్యాలలోని పొన్నాల గార్డెన్‌లో జరిగిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పోటీలలో గోధుర్ ఉన్నత పాఠశాలకు చెందిన తోట రుప్లాష తృతీయ స్థానం సాధించి ఈ నెల ఏడవ తేదీన హైదరాబాద్ జరిగేటటువంటి రాష్ట్రస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పోటీలకు ఎంపికైంది.అలాగే తృతీయ స్థానం సాధించినందుకు కార్యక్రమ నిర్వాహకులచే వెయ్యి రూపాయలతో పాటు జ్ఞాపికను,సర్టిఫికెట్‌ను అందుకోవడం జరిగింది.ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థినిలు బోడ హర్షిణి, ఆర్మూర్ హరిణి మండల స్థాయి ద్వితీయ,తృతీయ బహుమతులను గెలుచు కున్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని రూప్లాషను,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జోగ శివ కళ్యాణలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి మధు, ఉపాధ్యాయ బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఫిబ్రవరి (03) :** యువత ఆటల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సీఎం కప్ పోటీలను మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల తహశీల్దార్ వరప్రసాద్ మండలస్థాయి సిఎం కప్పు పోటిలను ఎంఇఓ బండారి మధు,ఎంపిడిఓ సిహెచ్ గణేష్ లతో కలిసి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రారంభించారు.ఈసందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ యువకులు సీఎం కప్పులో రాణించి రాష్ట్రస్థాయిలో మన మండలానికి పేరు తీసుకురావాలన్నారు.మండల స్థాయి సీఎం కప్పు చైర్మన్ ఎంపీడీవో గణేష్ మాట్లాడుతూ ఈరోజు కోకో,కబడ్డీ,వాలీబాల్ రేపు అథ్లెటిక్స్ , చెస్ ఆటలు ఉంటాయన్నారు.ఈ రెండో ఎడిషన్ సీఎం కప్పు పోటీల్లో యువత విరివిగా పాల్గొనాలని సుచించారు.ఈకార్యక్రమంలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు,ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఫిబ్రవరి 3 :** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని వేంపేట గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పాలకవర్గ సభ్యులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి కాలువల్లో చెత్తను వేయవద్దని,చెత్తను,మిగిలిన ఆహారపదార్థాలను గ్రామ పంచాయితీ ఏర్పాటు చేసిన డబ్బాల్లో వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు చంద్రచారి, దశకంత రాజు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో మోసం

**-ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘుచందర్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 3 :** మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి చెదంఇన కటకం చంద్రశేఖర్ అనే బాధితునికి ధరూర్‌కు చెందిన వేముల మల్లికార్జున్‌తో పరిచయం ఏర్పడగా,నిందితుడు మల్లికార్జున్ మల్టీ లెవల్ మార్కెటింగ్ బిజినెస్లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపాడని, విడతల వారిగా కటకం చంద్రశేఖర్ రూ.20లక్షల వరకు యూబిట్లో లో పెట్టుబడిగా పెట్టించాడని తెలిపారు. యూబిట్ మల్టీ లెవల్ బిజినెస్లో వేముల మల్లికార్జున్ తన పై లెవల్లో ఉన్న జగిత్యాలకు చెందిన పిల్లి కిషన్, ధరూర్కు చెందిన శివగంగా, యూపికి చెందిన యూబిట్ కంపెనీ మేనేజర్ బ్రిజ్ మోహన్, సంజయ్ గుప్తా, వాగేష్లు కంపెనీని నడిపిస్తారని చెప్పి దాదాపుగా 2వేల అమాయక ప్రజలను మోసం చేసి పెట్టుబడి పెట్టించారని తెలిపారు. పెట్టుబడి పెట్టిన అనంతరం బాధితుల కు డబ్బులు రాకపోవడంతో వారు జనవరి 31న నిందితునిపై జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. మంగళవారం ధరూర్ క్యాంపు రామాలయం వద్ద వేముల మల్లికార్జున్ను అదుపులోకి తీసుకని విచారించగా, మల్టీ లెవల్ బిజినెస్ ప్రజలను మోసం చేయడానికి తనకు తనపై లెవల్లో ఉన్న పిల్లి కిషన్, శివగంగా, బ్రిజ్ మోహన్, సంజయ్ గుప్తా, వాగేష్ అనే వ్యక్తులు ఉన్నట్లు తెలిపాడని, నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ ఇన్స్ పెక్టర్ పి.కరుణాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 3 :** కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.మంగళ వారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల మున్సి పల్ కౌన్సిల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరు పున బరిలో నిలిచిన అభ్యర్థులతో సమీ క్షా సమావేశాన్ని నిర్వహించారు.కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యా లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఇంటింటి ప్రచారంలో భాగంగా గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు,చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు .రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన లోని వైఫల్యా లను ఎండ గట్టాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.ఇతర పార్టీల బెదిరింపులు, కవ్వింపులకు భయ పడ వద్దని,రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని, బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు నాయకు లు,కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో మాజీ జడ్పి చైర్పర్సన్ దావవసంత సురేష్, బిఆర్ఎస్‌కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి

**-రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి**

**-మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, భద్రతపై వీడియో కాన్ఫరెన్స్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 3 :** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై జిల్లాల ఎస్పీలు,పోలీస్ కమిషనర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ పాత్ర,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు,పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు,క్రిటికల్ మరియు సున్నిత ప్రాంతాలపై పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చిం చారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంత వాతావరణంలో కొనసాగేం దుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లా డుతూ ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ బాధ్యతలు అత్యంత కీలకమని ,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.గత ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులు,ఎన్నికల సమయంలో నేరాల కు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితు లను గుర్తించి బైండోవర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీల వివరాలు, సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు,గ్రామాల వివరాలపై సంబంధిత అధికారులకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలన్నారు.ప్రతి అధికారి తన పరిధిలో పరిస్థితులపై స్పష్టమైన సమాచారం కలిగి ఉండాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియ మావళిని కఠినంగా అమలు చేయాలని ,డబ్బు,మద్యం తదితర ప్రలోభాలకు సంబంధించిన అక్రమ రవాణా, పంపిణీపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.పోలింగ్కు ముందు మరియు పోలింగ్ రోజు అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం,రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అసత్య వార్తలపై సైబర్ విభాగం ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టి,చట్ట విరుద్ధంగా వ్యవహరించే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా బందోబస్తు ఏర్పాటు చేసి, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి భద్రత కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొని,జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల భద్రతా ఏర్పాట్ల వివరాలను డీజీపీకి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డీఎస్పీ రఘు చందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షునిగా వెంకటేశ్వర్‌రావు



**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 3 :** జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షునిగా అయిల్నేని వెంకటేశ్వర్రావును నియమిస్తూ మంగళవారం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు అయిల్నేనివెంకటేశ్వర్రావు మాట్లాడుతూ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ మరింతా బలోపేతం చేస్తానని, గత ప్రభుత్వ హాయంలో చేసిన ప్రజలకు వివరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్సీ ఎల్.రమణ, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు భూమిపూజ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఫిబ్రవరి 3 :** మెట్‌పల్లి మండలంలోని చెర్లకొండాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థానిక నాయకులు, యువకులు మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా విగ్రహా దాత అమ్ముల లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేద్కర్ సమాజ మార్పుకు నడిపించిన మహనీయుడని కొనియాడారు. కుల వివక్ష, అసమానతలపై పోరాడి ప్రతి పౌరుడికి హక్కులు కల్పించిన నాయకుడు అంబేద్క రేనని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు సజీవంగా నిలవాలంటే విగ్రహ నిర్మాణానికి గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఫిబ్రవరి 3 :** మెట్‌పల్లి మండలంలోని వేంపేట గ్రామ శివారులోని వాగులో మల్లాపూర్ మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన దండే నర్సింహులు (46) అనే వ్యక్తి కరెంటు వైర్ తో చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్కు గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన దండే నర్సింహులు(46) పశువుల కాపరిగా గత కొన్ని రోజులుగా వేంపేటలో జీవిస్తుండగా, సోమవారం గ్రామ శివారులోని వాగులో చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్కు గురై మృతి చెందాడని, మృతుని భార్య దండే నర్సు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.కిరణ్ కుమార్ తెలిపారు.

## సమస్యలు ఉంటే దృష్టికి తేవాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 3 :** గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నచో వెంటనే తమ దృష్టికి తేవాలి అని పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ అన్నారు. పన్నూరు పాఠశాలలోని చేతి పంపు చెడిపోగా విద్యార్థులకు త్రాగునీటి సమస్య ఏర్పడింది. దీంతో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే గ్రామ సర్పంచ్ చిందం మహేష్ కు దృష్టికి తీసుకెళ్లారు.దీంతో ఆయన వెంటనే మరమ్మ తులు చేయించి త్రాగునీటి సమస్య లేకుండా చేశారు.ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాల ని అలాగే మంత్రి సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధి చేస్తాన ని మహేష్ అన్నారు.రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్య లేకుండా గ్రామంలో చూస్తానని మహేష్ అన్నారు.చేతిపంపు మరమ్మతులు చేయించిన సర్పంచ్ మహేష్‌కి ఉపాధ్యాయులు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి పార్టీకి మాజీ కౌన్సిలర్ రాజీనామా

**-అంబేద్కర్ విగ్రహానికి రాజీనామా పత్రం అందజేత**
**-పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని విమర్శ**
**-బీ-ఫామ్‌లు అమ్ముకుంటున్నారని ఆరోపణ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 03 :** బిజెపి పార్టీకి సిరిసిల్ల మున్సిపల్ పదో వార్డు మాజీ కౌన్సిలర్ బోల్గమ్ నాగరాజు రాజీనామా చేసినట్లు తెలిపారు. మంగళవారం ఆయన వార్డు నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ గత ఎనిమిది ఏళ్లుగా భారతీయ జనతా పార్టీని బలోపేతానికి కృషి చేస్తూ నరేంద్ర మోడీ నాయకత్వంలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేశానని, కానీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ఏకపక్షంగా పట్టణ అధ్యక్షుని జరిగిందని నిలదీస్తే తనపై కుట్రపూరితంగా వ్యవహరించి, మున్సిపల్ ఎన్నికల్లో బీ-ఫామ్ ఇవ్వకుండా అమ్ముకున్నాడని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా మున్సిపల్ కౌన్సిలర్ గా పనిచేసి అధికార పార్టీ తీరును ఎండగడుతూ ప్రజా సమస్యలపై పోరాడానని, పార్టీ అధిష్టానం కూడా పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని విమర్శించారు. అధిష్టానం తనకు పార్టీ బీ-ఫామ్ ఇవ్వకపోయినా వార్డు ప్రజలు తన వెంటే ఉన్నారని, మున్సిపల్ ఎన్నికల్లో పదో వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బరి లో ఉన్న తనను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాజీ కౌన్సిలర్ వెంట పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 03 :** సిరిసిల్ల డి.ఎస్.పి కె నాగేంద్రచారి ఆదేశానుసారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ధూమాల,బండ లింగంపల్లి గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్లారెడ్డిపేట సీఐ బి.శ్రీనివాస్‌గౌడ్‌ఎల్లారెడ్డిపేట ఎస్సై కే.రాహుల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్‌గౌడ్,ఎస్సై రాహుల్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించి,వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు ప్రజాసేవతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా పోలీస్‌శాఖ విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ గౌడ్,ఎస్ఐ రాహుల్ రెడ్డి పేర్కొన్నారు.

# విధుల్లో చేరిన ఏఎస్ఐ పంపరి చంద్రశేఖర్




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 03 :** చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎ.ఎస్.ఐగా పనిచేసిన పంపరి చంద్రశేఖర్ బదిలీపై వచ్చి మంగళవారం ఎల్లారెడ్డిపేట ఏఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేసిన పాషా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. గతంలో చంద్రశేఖర్ కానిస్టేబుల్‌గా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో సమర్థ వంతంగా విధులు నిర్వర్తించిపై అధికారుల మన్ననలను పొంది పోలీస్‌శాఖ నుంచి ప్రశంసలు అందుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 03 :** సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇపప్పుల లక్ష్మణ్ చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం చేపట్టారు. ఈ ప్రచారంలో ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కదిరె శ్రీనివాస్ గౌడ్ గంట బుచ్చగౌడ్‌లున్నారు,



**29వ వార్డులో లత నవీన్ కు ఓట్లు వేసి గెలుపించాలి**

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో 29వ వార్డులో కౌన్సిలర్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లత నవీన్ చేతి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అభ్యర్థితో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసి డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి,మెండే శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మూర్తి వెంకటేష్ రెడ్డి సిరిపురం నరేందర్‌లు ఓటర్లను అభ్యర్థించారు.

# శ్రమతో చదవండి..నగదు పొందండి

**-ప్రభుత్వ విద్యార్థులకు ఏసీపీ పిలుపు**
**-గోదావరిఖని ఏసిపి మడత రమేష్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 3 :** శ్రమతో చదివి నగదు పొందాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గోదావరి ఖని ఏసిపి మడత రమేష్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి'అను పోస్టర్‌ను గోదావరిఖని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ మల్లెత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏసీబీ మడత రమేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపి రమేష్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ 10వ తరగతి"కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ. 5లక్షలు,రెండవ స్థానానికి రూ. 3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ. 2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ. 1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ. 10వేల చొప్పున నగదు బహుమతులు అందజేయ నున్నట్లు సంస్థ యజమాన్యం తెలిపింది. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యా రంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఓలు కొట్టే భూమయ్య అమ్ముల రమేష్ ఎస్ఓలు గుమ్మడి శ్రీనివాస్ జబ్బార్‌ఖాన్,సిబ్బంది అప్పల సాగర్,కుత్యం సతీష్,సాధనాల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 3 :** రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలో మరియు పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆశా డే లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం మరియు బాల్య వివాహ నిషేధం చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ జె. సుచరిత మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క సేవలు, విద్య యొక్క ప్రాముఖ్యత, టోల్ ఫ్రీ నెంబర్లు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టం గురించి వివరిస్తూ మహిళలపై లైంగిక వేదింపులను అరికట్టుటకు గాను అంతర్గత ఫిర్యాదుల కమిటీని గురించి వివరిస్తూ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించడం జరిగింది. బాలల మరియు మహిళాల హక్కులు, ప్రభుత్వ పథకాలు వాటి వినియోగం, మాదక ద్రవ్యాల వల్ల జరుగుతున్న నష్టాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేగంపేట్ మెడికల్ ఆఫీసర్ . ప్రదీప్ కుమార్, రాఘవపూర్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి మమత, సిహెచ్‌ఓ భరత్, ఎం పి హెచ్ ఈ ఓ- సీతారామయ్య, డి డీ అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీమతి శ్యామల, ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు

# మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో తీరునున్న తాగునీటి కష్టాలు

**-సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్,ఫిబ్రవరి 03 :** రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో హౌసింగ్ బోర్డు కాలనీలో గడ్డం పల్లెలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వచ్చే వేసవి కాలం దృష్ట్యా సమస్యకి పరిష్కారం చూపాలని గ్రామస్థులు గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి వివరించగా సానుకూలంగా స్పందించి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సింగరేణి ప్రభావిత గ్రామమైన సుందిల్ల గ్రామ త్రాగు నీటి సమస్య తీర్చాలని,సింగరేణి అధికారులతో మాట్లాడి సింగరేణి నిధులతో సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో మంగళవారం గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ జనగామ సదానందం, వార్డు మెంబర్లు ఈగ ప్రశాంత్,విజయగిరి సదాశివ చారి,జనగామ స్టాలిన్,లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ చైర్మన్ కొరకొప్పుల సత్యంగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు, గర్రే పల్లి ప్రవీణ్ గౌడ్,కారే శంకర్, జునగరి శంకర్, సమక్షంలో పూజ కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి బోర్లు వేయడం జరిగింది.మంత్రి శ్రీధర్ బాబు ప్రజాపాలన పట్ల హౌసింగ్ బోర్డు,గడ్డం పల్లె వాసులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలుసుకొని తాగునీటి సమస్య తీర్చిన తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాటలు కాదు చేతల్లో చూపించే భగీరథుడు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అని,ఆయన స్పందించిన తీరుపట్ల ప్రజా పాలనపట్ల హౌసింగ్ బోర్డు,గడ్డం పల్లె వాసులు కాంగ్రెస్ పార్టీ పార్టీ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సమస్య పరిష్కారానికి సహకరించిన గ్రామ కాంగ్రెస్ నాయకుల పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# మంథని మాజీ శాసనసభ్యుడు చంద్రుపట్ల రాంరెడ్డి మృతి

**-నేడు మంథనికి పార్టీ దేహం రాక**
**-సంతాపం వ్యక్తం చేసిన పలువురు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) ఫిబ్రవరి 3 :** మంథని మాజీ శాసనసభ్యుడు చంద్రుపట్ల రాం రెడ్డి(80) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయన పార్తివదేహాన్ని మంథని కి బుధవారం తేనున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యం కారణంగా నెల రోజులుగా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ ఆయన మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రాం రెడ్డి  పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో 18 మార్చి1947లో చంద్రుపట్ల వెంకటరెడ్డి-అనసూయమ్మ దంపతులకు జన్మించారు. రాంరెడ్డికి ఇద్దరు కుమారులు ఆయన పెద్ద కుమారుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తండ్రిని ఆదర్శంగా తీసుకొని రాజకీయాలపై ఆసక్తితో విదేశాలలో ఉన్నత ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఇప్పుడు బిజెపి మంథని నియోజకవర్గం ఇన్చార్జిగా,రాష్ట్ర నాయకుడిగా పనిచేస్తున్నారు. ఆయన చిన్న కుమారుడు అనిల్ రెడ్డి విదేశాల్లోనే స్థిరపడ్డాడు. రాంరెడ్డి ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి ముత్తారం ఎంపీపీగా, మంథని శాసనసభ్యునిగా ఎదిగారు. 1994 నుండి 1999వరకు తెలుగుదేశం పార్టీ తరపున మంథని శాసనసభ నియోజకవర్గం  నుండి రాంరెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించాడు. తెలుగుదేశం పార్టీతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన రాంరెడ్డి, 1994లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటీచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిల్ల శ్రీపాద రావుపై 21,155 ఓట్ల మెజారిటీతో గెలుపొంది తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టాడు. శ్రీపాదరావు మరణానంతరం 1999లో జరిగిన ఎన్నికల్లో దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతిలో 15,271 ఓట్ల తేడాతో ఓడిపోయారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం తరువాత కెసిఆర్ ఆధ్వర్యంలో  తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరాడు. టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 2021 ఏప్రిల్ 3న తన కుమారుడు చందుపట్ల సునీల్ రెడ్డితో కలిసి బిజేపిలో చేరాడు. ముఖ్యంగా రైతుల కష్టాలు, గ్రామీణాభివృద్ధి అంశాలపై ఆయన చూపిన చిత్తశుద్ధి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. పదవుల కంటే ప్రజలే ముఖ్యమని నమ్మిన నేతగా, రాజకీయాలకు మానవత్వాన్ని జోడించిన వ్యక్తిగా రాంరెడ్డి గుర్తుండిపోతారు. రైతు పక్షపాతిగా, ప్రజల మనిషిగా ఆయన సంపాదించిన గౌరవం అపారమైనది. మంచితనానికి మారుపేరుగా నిలిచిన ఆయన ఇక లేరన్న నిజం మంథని ప్రజలకు తీరని లోటుగా మారింది. రామ్ రెడ్డి భౌతికకాయాన్ని బుధవారం మంథనికి తీసుకురానున్నారు. గురువారం ఉదయం అంతక్రియలను ముత్తారం మండలం సీతంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వారి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించనున్నారు. ఆయన చిన్న కుమారుడు అనిల్ రెడ్డి అనారోగ్యంతో ఉన్న తండ్రిని చూసి సోమవారం రాత్రి హైదరాబాదు నుండి అమెరికాకు బయలుదేరి వెళ్లారు.అంతలోనే మంగళ వారం ఉదయం తండ్రి మృతి చెందడం తో మళ్లీ ఆయన అమెరికా నుండి తిరిగి హైదరాబాదుకు తిరిగి వచ్చిన తర్వాత గురువారం అంత్యక్రియలు చేయనున్నారు. రాంరెడ్డి మృతి పట్ల నియోజకవర్గ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలియజేశారు.

# ఓటమి గెలుపుకు నాంది

**-తాసిల్దార్ తూము రవీందర్ పటేల్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 3 :** ఓటమి గెలుపుకు నాంది అని క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని అంతర్గమ్ తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు. మంగళవారం అంతర్గాం మండల స్థాయి విజేతలకు బహుమతులు తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అందజేశారు.మంగళ వారం అంతర్గాం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ అంతర్గాం టి.టి.ఎస్.లో పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సి.ఎం. కప్ మండల స్థాయి ఆటల పోటీలు కబడ్డీ, కోకో, వాలీబాల్, లాంగ్ జంప్ మరియు రన్నింగ్ క్రీడలలో గెలుపొందిన క్రీడా కారులకు బహుమతి ప్రదానోత్సవం అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ చేతుల మీదుగా బహుమతులు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ గెలుపొందిన క్రీడాకారులను గొప్పగా కొనియాడుతు అభినందించారు. కార్యక్రమములో అంతర్గాం, బ్రాహ్మణపల్లి మరియు పొట్యాల గ్రామాల గెలుపొందిన క్రీడాకారులు పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమానికి అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, ఎం.పి.డి.ఓ. తిరుపతి, ఎం.ఇ.ఓ. ఏకాంబరం మరియు పి.ఇ.టి.లు శోభారాణి, తిరుపతి, మౌనిక, నిర్మల అంతర్గాం, బ్రాహ్మణపల్లి మరియు పొట్యాల గ్రామాల క్రీడాకారులు మరియు యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్లో చేరిన "చింత"



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 03 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ బి ఆర్ ఎస్ నాయకుడు మాజీ ఎంపీటీసీ చింత శ్రీనివాస్ మంగళవారం స్థానిక కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రణవ్ పార్టీలో చేరిన శ్రీనివాస్ కు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చింత శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడై కాంగ్రెస్లో చేరుతున్నట్లు తెలిపారు. ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతం అవుతుందని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లురి విజయకుమార్, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, కాంగ్రెస్ నేతలు తొగరు సదానందం, తోట రాజేంద్రప్రసాద్, కౌరు సుగుణాకర్ రెడ్డి, గూడూరు స్వామి రెడ్డి, తాళ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపోచమ్మకు శ్రీమదేలేశ్వరస్వామికి బోనాలు





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 03 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రజకసంఘం ఆద్వర్యంలో ఘనంగా శ్రీపోచమ్మకు శ్రీమదేలేశ్వర స్వామి కి  మహిళలు ఇంటికో బోనం తీశారు.ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ మదేలేశ్వర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా మంగళవారం రజక సంఘానికి చెందిన మహిళలు ఇంటికో బోనం ఎత్తారు.ఉదయం పోచమ్మ ఆలయానికి సాయంత్రం శ్రీ మదేలేశ్వర స్వామి ఆలయానికి మహిళలు బోనం ఎత్తుకొని పోతరాజుల విన్యాసాలతో శివశత్తుల పూనకాలతో డప్పు చప్పుల్లతో ప్రధాన వీధుల గుండా రజక సంఘం వారు బందు మిత్రులతో కలిసి పెద్దఎత్తున ఊరేగింపుగా వెళ్లి మంగళ హారతులతో భక్తిశ్రద్ధలతో ఆలయాలలో మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పించుకున్నారు.

## ఏసీపీని కలిసిన ఆర్జీ3 జీఎం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 3 :** గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ను సింగరేణి సంస్థ ఆర్జి 3 జిఎం సుంకర మధుసూదన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆర్జి 3 జిఎం సుధాకర్ రావు ఇటీవలే పదవి విరమణ చేయగా ఆయన స్థానంలో సుంకర మధుసూదన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.దీంతో ఏసిపి రమేష్‌ను మర్యాదపూర్వకంగా జిఎం కలిసి పూల బోకే అందించి శాలువాతో సత్కరించారు.ఆయన వెంట ఏరియా సెక్యూరిటీ అధికారి షబ్బిరుద్దీన్,అటవీ శాఖ అధికారి కర్ణ, ఎస్టేట్ అధికారి ఐలయ్య పాల్గొన్నారు.

# మంథని పట్టణం శ్రీధర్‌బాబుతోనే పట్టణం అభివృద్ధి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 3 :** మంథని పట్టణ ప్రగతి మంత్రి శ్రీధర్ బాబుతోనే సాధ్యమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వార్డు అభ్యర్థుల బీఫామలను అందజేసినట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న పాల్గొన్నారు.



మంథని మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 13 వార్డులకు సంబంధించిన అభ్యర్థులకు బీఫాం లను అందజేశారు. మంథని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. 1వ వార్డు కుర్ర లింగయ్య,2వ వార్డు నూకల కమల్,3వ వార్డు శ్రీపతి బానయ్య,4వ వార్డు మద్దికట్ల ప్రవంతి రమేష్ బాబు,5వ వార్డు ముస్కుల సయేందర్ రెడ్డి,6వ వార్డు పోలు రజిత శివ,7వ వార్డు జంబోజు శ్రీమతి సమ్మయ్య,8వ వార్డ్ లైశెట్టి రజిత రాజు,9వ వార్డు మారుపాక నిహారిక నాగరాజు,10వ వార్డు పెంటరి రాజు,11వ వార్డు వోడ్నాల శ్రీనివాస్,12వ వార్డు వేముల లక్ష్మి సమ్మయ్య,13 వ వార్డు నుండి ఎల్లెంకి వంశీ లకు బీఫాంలోనే అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని మున్సిపల్ ప్రజలు మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు బలపరిచిన అభ్యర్థుల కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి అధిక మేజార్టీ గెలిపించి, మంథని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని తిరుపతి యాదవ్ కోరారు.

# ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు

**-జిల్లావ్యాప్తంగా 13,381 బస్తాల ఎరువుల బుకింగ్**
**-9,436 బస్తాల కొనుగోలు చేసిన జిల్లాలోని రైతులు**
**-రైతులు యాప్ సేవలు వినియోగించుకోవాలి**
**-జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 03 :** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు ఎరువులు కొనుగోలు చేస్తున్నారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని రైతులు యాప్ ద్వారా 13,381 ఎరువుల బస్తాలు బుకింగ్ చేశారని, 9,436 బస్తాలు కొనుగోలు చేశారని వెల్లడించారు. అన్ని చోట్ల రైతులకు సహాయం అందించేందుకు



హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్ లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు.

# పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 3 :** పెద్దపల్లి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాం అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణం లోని 12వవార్డు,29వ వార్డు మరియు 31వ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు నిర్వహించారు. ముందుగా సాగర్ రోడ్డు కంచేరభావి వద్ద గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణంలోని 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దొడ్డుపల్లి జగదీష్,29వ వార్డు ఇల్లందుల రజనీ కృష్ణమూర్తి మరియు 31వ వార్డులో మంథని నర్సింగ్ గార్లను ఈ నెల ఫిబ్రవరి 11వ తేదీ బుధవారం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో



కౌన్సిలర్లుగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచాక పెద్దపల్లి పట్టణం మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్ల రూపాయల నిధులను వెచ్చించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని గత పాలకులు అభివృద్ధి విషయంలో మొద్దు నిద్ర పోయారని విమర్శించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి సొంతింటి కల నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,జీరో వడ్డీ రుణాలు,200యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం,సన్న వడ్ల బోనస్,రైతు రుణమాఫీ,5లక్షల ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపుదల,రైతు భరోసా మరియు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం విషయంలో విఫలం అయ్యారని మళ్లీ ఎ మొహం పెట్టకొని ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్లను అడుగుతున్నారని విమర్శించారు. పెద్దపల్లి పట్టణం లో గత బి.ఆర్.ఎస్ పాలకులు నిలువు దోపిడీలకు పాల్పడ్డారని బి.ఆర్.ఎస్ పార్టీ వారి దోపిడీలను ప్రజలందరూ గమనిస్తున్నారని వారికి మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ ప్రజలు చైతన్యవంతులని బి.ఆర్.ఎస్ మరియు బీజేపీ పార్టీల వారికి ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్టీఓ కార్యాలయం ఆవరణలో పాత వాటర్ ట్యాంక్ స్థానంలో కొత్తగా వాటర్ ట్యాంక్,చందపల్లి డబుల్ బెడ్ రూం ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు చేస్తున్నామని తెలిపారు. రూ 62.50 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని,మరో 15కోట్ల నిధులు మంజూరు చేయించానని తెలిపారు. వీటిని ప్రజల అవసరాలను గుర్తించి నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రూ 77.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆధునీకరణ కోసం రూ 7.5 కోట్లు కేటాయించినట్లు వివరించారు. క్రీడల కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాని ఇందులో భాగంగా వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఇండోర్ బ్యాడ్మింటన్ షటిల్ స్టేడియం ఏర్పాటుకు డి ఎం ఎఫ్ టీ నుండి రూ 2.5 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు . పట్టణంలోని శివారు ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 3 :** జగిత్యాల మ్యాంగో కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికకు మంగళవారం సంఘ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించారు. కాగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైంది. అధ్యక్షునిగా అమీనోద్దీన్,ప్రధాన కార్యదర్శిగా ఎండి. జలీల్,కోశాధికారిగా మాడిషెట్టి మల్లేషంలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 7న నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్లో చేరారు...టికెట్ కొట్టారు..

**-అప్పటికప్పుడు టికెట్ కొట్టిన వైనం**

**(కొరెం సుధాకర్ రెడ్డి చురకల ప్రతినిధి హుజురాబాద్)**

మునిసిపల్ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి. మంగళవారం బిఫారాల సమర్పణకు చివరి రోజు కావడంతో ఆయా పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. కొన్ని వాటిల్లో టికెట్లు ఎవరికి వస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. 20వ వార్డులో టికెట్ చింత శ్రీనివాస్ సతీమణి నిర్మల ఆశించగా...టికెట్ కొయ్యడ శ్రీదేవి కమలాకర్‌కు లభించింది. దీంతో చింత శ్రీనివాస్ మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ సమక్షంలో ఆ పార్టీలో చేరి...అదే 20వ వార్డులో బీఫారం పొందారు. అప్పటికప్పుడు పార్టీలో చేరి టికెట్ తెచ్చుకోవడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. మొదటి నుండి టికెట్ ఆశించిన,చైర్పన్ అభ్యర్థిగా ప్రచారమైన ఇందిరానగర్కు చెందిన ఏముల పుష్పలతకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడం గమనార్హం. దీంతో ఆమె విలేకరులతో తన ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వర్గానికి చెందినందునే టికెట్ రాలేదని ఆమె అన్నట్టు తెలిసింది. కాగా..ఇటీవలే పార్టీలో చేరిన మరో అభ్యర్థి జున్నోజు భాస్కర్ కాంగ్రెస్ టికెట్ పొందారు.

## 22వ వార్డులో దూసుకుపోతున్న తలకొక్కుల శ్యామల ప్రసాద్

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 3 :** హుజురాబాద్ పట్టణంలోని 22 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి తలకొక్కుల శ్యామల ప్రసాద్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రసాద్ స్థానికంగా పట్టణ వాసులందరికీ సుపరిచితుడు.



డీసీఎంఎస్ కాంప్లెక్స్ లో మనీషా ఫోటో స్టూడియో నిర్వహిస్తున్నారు. గత 30 ఏళ్లుగా అందరికీ అందుబాటులో ఉంటున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రసాద్కు అన్ని వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయి. 20వ వార్డులో అందరూ రాజకీయాలకతీతంగా శ్యామల ప్రసాద్కు మద్దతిస్తున్నారు.

**వార్డు అభివృద్ధికి కృషి చేస్తా**

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మద్దతుతో, బి ఆర్ ఎస్ బీఫారంతో తాను బరిలో నిలిచానని ప్రజలు ఇతరులను ఆశీర్వదించాలని తలకొక్కుల శ్యామల అన్నారు. వార్డులో పెద్దలందరూ తనకు మద్దతు ఇస్తున్నారని, తనకు అవకాశం ఇస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని ఆమె తెలిపారు.

## ఘనంగా శబ్ ఏ బరాత్ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 3 :** పెద్దపల్లి జిల్లాలో ముస్లిం సోదరులు శబ్ ఏ బరాత్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. తమ పెద్దలకు గుర్తింపుగా ఈ వేడుకలను హిజ్రి షాబాన్ నెల 15వ తేదీ ముస్లిం సోదరులు చేసుకుంటారు. తమ తమ ఇండ్లలో వంటకాలు చేసుకొని స్వర్గస్థులైన తమ బంధువులకు సమర్పిస్తారు. అనంతరం ఆయా మసీదుల్లో వెళ్లి జాగారం చేసి రాత్రంతా స్వర్గస్థులైన పెద్దల కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. అలాగే అర్ధరాత్రి ఆయా కబ్రిస్తాన్‌లకు వెళ్లి తమ పెద్దలకు పూలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. కమాన్‌పూర్,గోదావరిఖని, రామగుండం, ఎనిమిదవ కాలనీ సెంటినరీ కాలనీ మంత్ అని తదితర ప్రాంతాల్లోని ముస్లిం సోదరులు శబ్ ఏ బరాత్ వేడుకలను నిర్వహించుకున్నారు.

## హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలపై జెండా ఎగరేస్తాం

**-గెలుపు గులాబీ అభ్యర్థులదే**
**-బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 3 :** మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరేస్తామని, ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం అయన రెండు మున్సిపాలిటీలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ బీ ఫారాలను అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో కోట్లాది రూపాయలతో గత పదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని గుర్తు చేసారు.నాటి రెండు మేజర్ గ్రామ పంచాయతీలు నగర పంచాయతీలుగా ,మున్సిపాలిటీలుగా చేసిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రెండు పట్టణాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లిచ్చామని అన్నారు. సిసిరోడ్లు, డ్రైనేజీలు,పార్కులు,స్మశాన వాటికలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తమ ప్రభుత్వం నిర్వహించిందని,మున్సిపల్ కాంప్లెక్సులను, మున్సిపల్ కార్యాలయాల భవనాలను తమ ప్రభుత్వమే నిర్మించిందని గుర్తు చేసారు.

**కాంగ్రెస్ చేసిందేమి లేదు**

రాష్ట్రంలో రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధికి చేసిందేమి లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. నాటి బిఆర్ఎస్ అభివృద్దే తప్ప హుజురాబాద్లో, జమ్మికుంటలో ఒక్క సిసి రోడ్డయినా నిర్మించారా?అని అయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటికూడా అమలు కాలేదని,హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలంగా ఉందని,60కి 60స్థానాలను గెలిచే అవకాశం ఉంది అని రెండు మున్సిపాలిటీలు గెలుచుకుంటామని అయన ధీమా వ్యక్తం చేసారు.కొన్ని చోట్ల కాంగ్రెస్,బిజెపీ పార్టీలకు అభ్యర్థులు కూడా కరువయ్యారని, ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ వైపు బి ఆర్ ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అయన కోరారు. తమ అభ్యర్థులంతా ప్రజలతో మమేకమై పనిచేస్తారని,ప్రజా సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని, గుణపాఠం చెప్పాలని ఆయన పిలునిచ్చారు.

## ట్రాక్టర్ బోల్తా పడి కూలీలు మృతి

**-నలుగురు కూలీలు మృతి....మృతుల సంఖ్య పెరిగే అవకాశం**
**-సహాయక చర్యలు చేపడుతున్న అధికార యంత్రాంగం**







**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 3 :** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని మోగిలిపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో పసుపు పంటకు సంబంధించి పనులు ముగించుకుని తమ ఇంటికి వచ్చే క్రమంలో చెరువు కట్ట మార్గంలో ట్రాక్టర్ బోల్తా పడి పలువురు కూలీలు మృతి చెందారు.కాగా సంఘటన స్థలానికి పోలీసులతో పాటు వైద్య సిబ్బంది చేరుకొని సహాయక చర్యలు చేపడుతున్నారు.మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి

**-గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 3 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో ఈనెల లో జరిగే ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలి అని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మారుతీ నగర్ (60) డివిజన్ విఠల్ నగర్ (12) డివిజన్ ప్రాంతాల్లో ప్రజల చే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గొడవలు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు సందేశాలు చేయడం వ్యక్తిగత దూషణలకు అక్రమ అసత్య ప్రచారం చేరాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయం వద్ద దేవాలయాల వద్ద మసీదుల వద్ద ఎలాంటి వాల్పోస్టర్లు అంటించకూడదని అలాగే గోడ రాతలు రాస్తే వారిపై చర్యలు తప్పని హెచ్చరించారు. ఈనెల 16వ తేదీ వరకు కూడా అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు టపాకాయలు కాల్చడానికి అనుమతి అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉన్నచో పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రజల భద్రత కొరకు పోలీసులు పనిచేయుచున్నారని పోలీసులకు సహకరించాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై రమేష్, అనూష తోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## ఎడ్లబండ్ల పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి అడ్లూరి



**-ఆలయంలో ప్రత్యేక పూజలు**

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఫిబ్రవరి 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గుట్టపై వెలసిన స్వయం భూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళ వారం నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీల్లో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ బహుమతులను అందజేశారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎడ్ల బండ్ల పోటిల్లో 20ఎడ్ల బండ్లు పాల్గొనగా ప్రథమ స్థానంలో నిలిచిన ఆంజనేయ స్వామి జాబితాపూర్ కు, జంగిలి లక్ష్మన్ కుటుంబం ద్వారా 21 వేలు,ద్వితీయ స్థానంలో నిలిచిన కోటపెల్లి సాగర్ అతలాపూర్ కు జిజిఎం బ్రిక్స్ పవన్ జగిత్యాల ద్వారా 11 వేలు,తృతీయ స్థానంలో నిలిచిన నేరెళ్ల నరేష్ గౌడ్ వెలుగు మట్లకు గోరువంతుల రాజన్నకుటుంబం ద్వారా 5వేల16 నగదు బహుమతులను అందజేశారు .అనంతరం మంత్రి అడ్లూరి గుట్టపై నున్న శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి సేవా పల్లకిని మోసి భక్తిచాటుకున్నారు. అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వచనం ఇచ్చారు. అన్ని ఏర్పాట్లతో బ్రహ్మోత్సవాలను విజవంతం చేసిన ఆలయ నిర్వాహకులను మంత్రి అభినందించారు.ఈకార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య, ధర్మకర్తలు, సర్పంచ్ రాజయ్య,ఉపసర్పంచ్ గంగయ్య, పురప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## 26వ వార్డు అభ్యర్థి..
## కేసిరెడ్డి లావణ్యకు సంఘీభావం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 3 :** హుజురాబాద్ పట్టణంలో 26వ వార్డులో మునిసిపల్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కేసిరెడ్డి లావణ్య కు అవార్డు మహిళలు సంఘీభావం ప్రకటించారు. మంగళవారం సాయంత్రం వార్డులోని జెకె వీధిలో మహిళలు లావణ్య నరసింహారెడ్డికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. లావణ్య నరసింహారెడ్డి వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని ప్రశంసించారు. నాలుగోసారి కౌన్సిలర్ గా భారీ మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. వార్డు సభ్యుల, ప్రజల, ఓటర్ల అభివృద్ధి సంక్షేమం కోసం ఆయన నిరంతరం పరితపిస్తున్నారని, శ్రమిస్తున్నారని ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఏ అవసరం వచ్చిన వెంటనే స్పందిస్తున్నారని అన్నారు. మరోసారి లావణ్యను గెలిపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్క అరుణ కృష్ణ మూర్తి, శిల లత, మునుగంటి స్వరూప రాణి, ఇనుగాల లచ్చమ్మ, గట్టు రాజేశ్వరి, తాటిపాముల యశోద, ఉడుత లత తదితరులు ఉన్నారు.